జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 12-4-2025 పేజీలు : 8

కరీంనగర్: ధాన్యం కొనుగోళ్లకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. యాసంగిలో 3.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ల లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నది. చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం చొప్పదండి నియోజకవర్గంలో లాంఛనంగా కొనుగోళ్లకు శ్రీకారం చుట్టనున్నారు. జిల్లాలో ప్రతి గ్రామంలోనూ, పెద్ద గ్రామాల్లో అవసరమైతే రెండేసి కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 180, ఐకేపీ ఆధ్వర్యంలో 120, డీసీఎంఎస్ ఆధ్వ ర్యంలో 38, హాకా ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ధాన్యం కోతలు పూర్తవుతుండడంతో రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 342 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 3.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ కొనుగోలు కేంద్రాలలో సన్న,దొడ్డు రకం వరి విత్తనాలను కొనుగోలు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు.

మిగతా 8లో...



# ధాన్యం కొనుగోళ్లకు సర్వం సిద్ధం

- 342 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు - 5.86 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా

## హుజురాబాద్ నియోజకవర్గంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ...

**607 లబ్ధిదారులకు రూ.6.07 కోట్ల చెక్కుల పంపిణీ**

**తులం బంగారానికి మోక్షం ఎప్పుడో...?**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట, ఏప్రిల్11( ప్రజాజ్యోతి ): హుజురాబాద్ నియోజకవర్గం లోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెక్కుల పంపిణీ చేశారు..

5 లో..



## యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ 11 : యువ వికాసం అమలు కు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రాజీవ్ యువ వికాసం పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.



మిగతా 4లో...

# గీర్వాణి పాఠశాలలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు




చొప్పదండి, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): గీర్వాణి విద్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే భారతీయ సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త, హిందూ కుల వివక్ష లింగ అసమానత వంటి సామాజిక అన్యాయాలను వ్యతిరేకించారని చెప్పారు. సమాజంలో సామాజిక మార్పు తీసుకురావడానికి ఎంతగానో కృషి చేశారని, బాలికల చదువు కోసం పాఠశాలను స్థాపించిన మొట్టమొదటి వ్యక్తి జ్యోతి బాపులే అని పేర్కొన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి వ్యక్తి ఇతనేనని, సత్యశోధక్ సమాజాన్ని స్థాపించారని, గాంధీజీ కంటే ముందుగానే జ్యోతిబాపూలే జననీరాజ నాలందుకున్నారని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరు నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి, ప్రియ, అక్షయ, సంజన, అనూష, వనజ, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ముద్ర లోన్లు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

## వార్డ్ సమస్యలు తీర్చేందుకు గావ్ చలో బస్తి ఛలో కార్యక్రమం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి

సుల్తానాబాద్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డ్ సుభాష్ నగర్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గావ్ చలో-భస్తీ చలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి హాజరైనారు. మొదటగా పెరిగిద్దల హనుమాన్ దేవాలయంలో పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమములో బాగంగా దేవాలయాన్ని, పాఠశాలను శుద్ధి చేయడం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... దేశంలోని ప్రతి రాష్ట్రములో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దేశంలో ప్రతి బస్తిలో క్రియశీలాక కార్యకర్తలతో కలిసి ప్రతి బస్తిలో సమస్యల గురించి, కార్యకర్తల సమస్యలో బాగోగుల గురించి దేశంలో జరుగుతున్న అభివృద్ధి గురించి తెలియజేసారు, జిల్లా ప్రధానకార్యదర్శి కదారి అశోకరావు మాట్లాడుతూ... మోడీ మన దేశానికి అందించిన అభివృద్ధి సుల్తానాబాద్ మండలాన్ని రూరర్బన్ స్కీమ్ ఇచ్చి మండలాన్ని పట్టణానికి అభివృద్ధి కారుకులన్నారు. జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్ మాట్లాడుతూ, దేశం మొత్తంలో ప్రతి కుటుంబానికి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, వైకుంఠ దామలు, కరోనా వ్యాక్సిన్స్ ఇచ్చి అభివృద్ధి చేసారని అన్నారు. ఈ సందర్భముగా బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులను రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మార్చి పథకాలను అమలుపరుస్తున్నారని బిజెపి ప్రభుత్వం తోని పేద కుటుంబాలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు అనంతరం మిట్టపల్లి ప్రవీణ్ ఆధ్వర్యంలో 60 సంవత్సరాలు



నిండిన వారికి వృద్ధ మహిళలకు చీరలు, వృద్ధులకు దోతులు, పంపిణి చేశారు. ఎస్సీ కాలనీ బస్తీ వాసులతో అందరితో బిజెపి నాయకులు సహపంక్తి భోజనం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కదారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, ఎనగందుల ఎల్లయ్య, సలిగంటి కొమురయ్య, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్, నాగుల మల్యాల తిరుపతి, కోట నాగేశ్వర్, అన్నమనేని రఘుపతి రావు, వెగొలపు శ్రీనివాస్ గౌడ్, లంక శంకర్, ఎస్ఎంపి వనజా, భాగ్యలక్ష్మి, మాటూరి లత, గజభింకర్ పవన్, ఎగొలపు సదయ్య గౌడ్, ఎల్లాంకి రాజు, కందునూరి కుమార్, బుర్ర సతీష్ గౌడ్, కొల్లూరి సంతోష్, శేకర్ మాస్టర్, మెండ శంకరయ్య పల్లె తిరుపతి, వల్స సాయి కిరణ్, గుడ్డ వెంకటేష్, కందునూరి మనోహర్, పోచంపల్లి ఈశ్వర్ బస్తీ మహిళలు బిజెపి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



ఇల్లందకుంట,ఏప్రిల్11( ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట మండల కేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మహాత్మ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.. పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. దేశానికి పూలే అదించిన సేవలను స్మరించుకున్నారు. వర్ణవివక్షను రూపుమాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం ,మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన కార్యచరణ మహోన్నతమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్, పెద్ది శివకుమార్, గోలి కిరణ్ , గుడిశాల పరమేశ్వర్ , బొమ్మ శీను, మారపల్లి ప్రశాంత్ , కారింగుల రాజేందర్,మీస రాజయ్య, గంగారపు మహేష్ ,కోడం శ్రీనివాస్, తోడేటి కిషన్ ,గురుకుంట్ల స్వామి, అన్నారపు సాయి, బండి మల్లయ్య ,మ్యాడిద తిరుపతిరెడ్డి, కారెట్ల పెళ్లి మణి, మోటపోతుల రాము, దారా నరేష్, జక్కు కుమార్ ,మంకు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు..

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

### బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



చొప్పదండి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి198 సందర్భంగా భారతీయ జనతా పార్టీ చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో ఆర్నకొండ గ్రామంలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం పనిచేసిన యోధుడని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే అనేక పోరాటాలు చేసి పెత్తందారి వ్యవస్థను రూపుమాపిన గొప్ప పోరాట యోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి ,మొగిలి సారయ్య, తోట కోటేష్ ,గొల్లగట్టయ్య, కుక్కల అంజయ్య, జక్కుల అంజయ్య, సాదుల రమేష్, వెంకటరమణ, తాళ్లపల్లి రవి, ఇరుకుల రాజకుమార్ ,గుంట ఐలయ్య, తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన మల్కపేట రామాలయం బ్రహ్మోత్సవాలు



కొనరావుపేట: ఏప్రిల్.11(ప్రజా జ్యోతి) మండలం లోని మల్కపేట గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రథమ సంవత్సరం సందర్భంగా ఈనెల 6 వ తేదీ నుండి 11వ తేదీ శుక్రవారం వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు చివరి రోజు చైత్రమాసం శుక్లపక్షం శుక్రవారం రోజున లక్ష్మీదేవి అమ్మవారి తిరు నక్షత్రం సందర్భంగా అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ వేడుకలో ఆలయ వ్యవస్థాపకులు చల్మెడ ఆనందరావు గారు వారి కుటుంబ సభ్యులు చల్మెడ వెంకటేశ్వరరావు గారు, బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు మండల నాయకులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శుద్ధ జల కేంద్రం వేలం

కొనరావుపేట: ఏప్రిల్.11(ప్రజాజ్యోతి) మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో ఈరోజు గ్రామ శుద్ధప్రత్యేకాధికారి శ్రీ %+% శంకర్ రెడ్డి గారి అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసి 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామపంచాయితి వారసంత మరియు శుద్ధ జల కేంద్రాన్ని వేలము నిర్వహించడం జరిగింది. ఇట్టి వేలంలో వారసంత రూ. 20000/- రూపాయలు మద్దతు ధర నిర్ణయించగా దీనిని రూ.40300/-రూపాయ లకు శ్రీ తైదల దేవదాసు దక్కించుకున్నారు. అలాగే శుద్ధ జల కేంద్రాన్ని 40000 రూపాయలకు మద్దతు ధర నిర్ణయించగా దీనిని రూ. 40200/రూపాయ లకు శ్రీ రెండ్ల రాజు దక్కించుకున్నారు. ఇట్టి వేలం దక్కించుకున్నారికి అవకాశం 31-03-2026 వరకు అమలులో ఉంటుదని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఆరిఫ్ గారు, గ్రామ పంచాయితి కార్యదర్శి సాయికృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

కొనరావుపేట: ఏప్రిల్.11(ప్రజా జ్యోతి)



మహాత్మా జ్యోతిబా పూలే గారి 199 వ జయంతి వేడుకలు నిర్వహించారుద. అట్టడుగు వర్గాల అభ్యునతి కోసం నిరంతరం పోరాటం చేసిన పోరాట యోధుడు..మహిళల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన సంఘుసంస్కర్త.. సాంఘీక విప్లవకారుడు.. బ్రాహ్మణీయతను ప్రతిఘటించిన సాహసి..వేద పురాణాల వాస్తవికతను ప్రశ్నించిన హేతువాది.. సమాజంలో కుల హెచ్చుతగ్గులను సమం చెయ్యడానికి నిరంతరం పని చేసిన త్యాగశీలి.. సామాజిక వ్యవస్థలో ఉన్న రోగాలను పసిగట్టి అసలైన శాస్త్ర చికిత్స చేసిన సామాజిక న్యాయ వైద్యుడు మహాత్మా జ్యోతిబా పూలే అని కొనియాడారు.మహాత్మా జ్యోతిబా పూలే గారి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని మాట్లాడారు

## హనుమాన్ మాల దీక్ష పరులకు అల్పాహారం అందజేత

### మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో హనుమాన్ దీక్ష పరులకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శు క్రవారం రోజున అల్పహారాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ సబ్బనిరాజమల్లు కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ మాజీ ఎంపీటీసీలు మొగిలి సదానందం పొట్యాల మొండయ్య మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హనుమాన్ దీక్షపరులు పాల్గొన్నారు

## కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో అంబలి వితరణ కేంద్రం ప్రారంభం




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు తణుకు సాయి ఆధ్వర్యంలో కమాన్ కూడలి వద్ద "అంబలి వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి అంబలి కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు నగునూరి రాజేందర్ జిల్లా అధ్యక్షులు కన్నా కృష్ణ , 48వ డివిజన్ కార్పొరేటర్ దుర్శెట్టి అనూప్ కుమార్ లు హాజరై అంబలి వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ యువజన సంఘం అధ్యక్షులు తనకు సాయి కృష్ణ మాట్లాడుతూ వేసవికాలం ముగిసే వరకు సుమారు ప్రతిరోజు 500 మందికి ఉదయం 9:00 గంటల నుంచి అంబలి వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎండ తాకిడి వల్ల తలెత్తే సమస్యలో కొంతమేర ఉపశమనం కలిగేలా , ఆరోగ్య రీత్యా అంబలి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నందున ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి పట్టణ మహిళా సంఘం రావికండి భాగ్యలక్ష్మి ,జిల్లా అధ్యక్షురాలు చకిలం స్వప్న ,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సాయి కృష్ణ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కన్న సాయి, కోశాధికారి సూరజ్ అదనపు ప్రధాన కార్యదర్శి గంప వెంకటేష్, ఉపాధ్యక్షులు ఆకాష్ ,రాహుల్, రాజేష్, కార్యదర్శి సాయి కృష్ణ ,ప్రమోద్ ,యశ్వంత్, సాయి యువజన సంఘం సభ్యులు ,ఆర్యవైశ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే మార్గం అందరికీ ఆదర్శనీయం

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్



**జమ్మికుంట, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**

జమ్మికుంట పట్టణంలోని యువజన కాంగ్రెస్ కార్యాలయంలో మండల యువజన అధ్యక్షుడు బుడుగే శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్త్రీల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు మహనీయుడు పూలే కృషిచేశారని తెలిపారు. తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త పూలే అని అభివర్ణించారు. సమ సమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్యమని చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, ఫిషరీస్ విభాగం రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాతకాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, దొడ్డ నవీన్, పాతకాల ప్రవీణ్, రాజ్ కుమార్, పచ్చిమట్ల భాను, జావిద్, అస్రఫ్, సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ – 11:**

చదువు తోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య మ ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిల్, ఎస్సి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని



అన్నారు. ఒక రాత్రిలో అనూహ్యమైన మార్పులు రానప్పటికి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని, మెరుగైన విద్యాబోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మహనీయుల జయంతి ఉత్సవాలలో వచ్చిన వక్తలు అడిగిన వివిధ అంశాలను అధికారులు సంపూర్ణంగా వివరించాలని, మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే.రంగా రెడ్డి, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాశ్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎన్. శంకర్, వివిధ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**

మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రపంచంలోనే లేదా ఈ భూమి మీద మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు బుద్ధుడు అదేవిధంగా ఆధునిక భారతదేశ చరిత్రలోనే మొట్ట మొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఈ ఆధునిక సమాజంలో పీడిత, వెనుకబడిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన చిరస్మరణీయుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పట్ల వివక్ష, అంటరానితనం, సాంఘిక దురాచారాలకు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. ప్రతి ఒక్కరు మహనీయుల అడుగుజాడల్లో వారి ఆలోచనలతో సమాజ శ్రేయస్సుకై పాటుపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వుస్తే%శీ% శ్రీనివాస్, లచ్చన్న, మంథని రమేష్, మంద శ్రీనివాస్ గౌడ్,పొన్నం తిరుపతి గౌడ్, పోడేటి వెంకటేశం గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, వీరగోని అంజయ్య గౌడ్, వేముల శ్రీకాంత్ గౌడ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం అమలు కు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ 11 :** యువ వికాసం అమలు కు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రాజీవ్ యువ వికాసం పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు అర్హులని, తెల్ల రేషన్ కార్డు లేని పక్షంలో ఆదాయ ధ్రువీకరణ పత్రం లో వార్షిక ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాలలో 1,50,000 రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లెదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సైతం సర్టిఫికెట్లు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో ఆన్ లైన్ పోర్టల్ లో లేదా ఆఫ్ లైన్ లో దరఖాస్తు చేయాలని అన్నారు. ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఆఫ్ లైన్, ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ చేయాలని, ఆన్ లైన్ లో సమర్పించిన దరఖాస్తులను సైతం ప్రింట్ తీసుకొని పెట్టుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారి, బ్యాంకర్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి ఒకరు కలుపుకొని బృందంగా ఏర్పాటు కావాలని అన్నారు. మండల బృందం దరఖాస్తులను స్క్రూటినీ చేసి అర్హులను గుర్తించి జిల్లా బృందానికి పంపాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 32 వేల దరఖాస్తులు వచ్చాయని, ఏప్రిల్ 14 వరకు మరో 3 వేల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి మంజూరు చేసే యూనిట్ లక్ష్యాల వివరాలను ఏప్రిల్ 15 నాటికి సిద్ధం చేయాలని కలెక్టర్ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారికి తెలిపారు. ఏప్రిల్ 30 వరకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి అర్హుల ఎంపికకు ఎంపీడీఓ లు ,మున్సిపల్ కమిషనర్లు బ్యాంకర్లతో చర్చించి తుది ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. యువ వికాసం లబ్ధిదారుల ఎంపికకు పాటించే విధి విధానాలు, షెడ్యూల్ పై మీడియా ద్వారా దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఉండాలని అన్నారు. దరఖాస్తుల స్క్రుటిని తరువాత పథకానికి ఒక దరఖాస్తు ఎందుకు ఎంపిక చేస్తున్నాం, మరొకరి దరఖాస్తు ఎందుకు తిరస్కరిస్తున్నామో కారణాలు తెలియజేస్తూ జిల్లా కమిటీకి పంపాలని కలెక్టర్ తెలిపారు. ఒక గ్రామంలో ఒకే రకమైన యూనిట్లు స్థాపించకుండా జాగ్రత్తలు పాటించాలని, లాభదాయక యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ ,లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఈడి ఎస్సీ కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్లు ఎంపిడిఓలు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా పూలే విగ్రహావిష్కరణ




**గోదావరిఖని , ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**
గోదావరిఖనిలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సింగరేణి అర్జీవన్ జిడికే ఓసిపి5 లో జరిగిన కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య హాజరై రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,అర్జీ1 జిఎం డి.లలిత్ కుమార్ తో కలిసి పూలే విగ్రహావిష్కరహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడతూ జ్యోతీరావు గోవిందరావ్ పూలే వెనుకబడిన బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని,గతంలో బీసీ లపై ఎన్నో అవమానాలు, అనిచివేతకు గురయ్యేవారని గుర్తు చేశారు.బీసీ అభ్యున్నతికి పూలే చేసిన సేవలను కొనియాడారు.సింగరేణి సంస్థలో కుడా తమ సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, సింగరేణిలో బిసి ఉద్యోగులకు సంబందించి రావలసిన అన్ని బెన్ఫిట్స్ లను తప్పకుండా సాదిస్తామని,బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని సూచించారు.బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్.బిసిఈఎ ఫౌండర్ ఫౌండర్ పంజాల శ్రీనివాస్,ఎస్.బిసిఈఎ ప్రసిడెంట్ వసంత్ కుమార్,బిసి లైజన్ అధికారి పెరుమాళ్ళ శ్రీనివాస్,పిఒ చంద్ర శేఖర్,ఎస్.ఓ.ఎం అనిల్ గబాలే,దిటి చంద్ర మౌళి,మల్లేశం,జనరల్ సెక్రటరి వూట్ల దేవా చారి,ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం,నాయకులు సదానందం,రాజి రెడ్డి,యాదగిరి సత్తయ్య,ఖయ్యుం,వడ్డేపల్లి శంకర్,మోహన్, పెంచాల తిరుపతి,గుర్రం ప్రభుదాస్,మహంకాళి స్వామి,పెద్దెల్లి ప్రకాష్,ఎసిపి మడత రమేష్,మెందె రమేష్,బిసి పిట్ సెక్రటరి చిందం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బేగంపేట చౌరస్తాలో చేతి బోరు పంపు ఏర్పాటు



**రామగిరి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలం బేగంపేట గ్రామ చౌరస్తాలో శుక్రవారం పబ్లిక్ చేతి బోరు పంపు ఏర్పాటు చేశారు. గ్రామంలోని తాగునీటి సమస్యను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి పంపు మిషన్ పంపించారని కాంగ్రెస్ నాయకులు కాల్వాల శంకర్, ముత్తే చంద్రమౌళి, దాసరి శివ తెలిపారు.గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో బోరు పంపు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. ఈ నెల 18న చౌరస్తాలో శ్రీపాదరావు స్మారక బస్ స్టేషన్ నూతన నిర్మాణాన్ని ప్రారంభించనున్నట్టు తెలిపారు.

# నూతన రామాలయం నిర్మాణంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 11**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం లో భూమి పూజ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శుక్రవారం రోజున ప్రత్యేక పూజలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేన సదయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ రాజమల్లు మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

**జమ్మికుంట, ఏప్రిల్11( ప్రజాజ్యోతి ):**




జమ్మికుంట పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు దాసరపు మహేందర్ యాదవ్ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా లో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను నిర్వహించారు.. పూలే చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూలే సేవలను గుర్తు చేసుకున్నారు... దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల కోసం స్కూలు ఏర్పాటు చేసినటువంటి వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు.. పూలే తన సతీమణి సావిత్రిబాయి పూలే గారికి విద్యను నేర్పించి తన ద్వారా దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల కోసం స్కూలు ఏర్పాటు చేసినటువంటి వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, జోనల్ కోఆర్డినేటర్ మారేపల్లి మొగిలయ్య, జిల్లా సభ్యులు ఈదునూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు..

# కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్ష పరులకు రెండో రోజు అన్న ప్రసాదం

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి)**
మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న హనుమాన్ స్వాముల బిక్ష రెండవ రోజుకు చేరింది. కొత్తపల్లి లోని జయపాల్ రెడ్డి ఫామ్ హౌజ్ లో మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్ దాతగా వ్యవహరించగా... పలువురు ఆంజనేయ స్వామి దీక్షపరులు, ఆంజనేయ భక్తులు హాజరయ్యారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. దాదాపు 300 మంది ఆంజనేయ స్వాములకు గురుస్వామి డి సంపత్ ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ డి సంపత్ తోపాటు హనుమాన్ దీక్షాపరులు కొమురయ్య, ఎల్కపల్లి కొమురయ్య, మల్లేషం, సంద అశోక్, పొరండ్ల శ్రీను, శివ, కరుణాకర్, అనిల్, విజయ్, కుమార్, ఆంజనేయ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ నియోజకవర్గంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

**607 లబ్ధిదారులకు రూ.6.07 కోట్ల చెక్కుల పంపిణీ**

**తులం బంగారానికి మోక్షం ఎప్పుడో...?**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**




**జమ్మికుంట, ఏప్రిల్11( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ నియోజకవర్గం లోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెక్కుల పంపిణీ చేశారు.. హుజురాబాద్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు రూ.6,07,70,412 విలువగల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులలో హుజురాబాద్ మండలం 167 చెక్కులు,జమ్మికుంట మండలం %-% 233 చెక్కులు, వీణవంక మండలం145 చెక్కులు,ఇల్లందకుంట మండలం 62 చెక్కులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పటికీ ఒక్క గ్రామానికైనా ఇచ్చిందా అని సూటిగా ప్రశ్నించారు... ప్రజలను మోసం చేస్తూ, అమలు చేయని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారానికి మోక్షం ఎప్పుడో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే ప్రజలకు ఊరట ఇస్తున్నాయని అన్నారు.కేసీఆర్ మీద కోపం ఉంటే పథకాల పేర్లు మార్చండి కానీ ప్రజలకు మేలు చేసే పథకాల్ని మాత్రం కొనసాగించండి అని హితవు పలికారు.ఆరోగ్యశ్రీ, కేసీఆర్ కిట్ వంటి జనహిత పథకాలు కూడా నిలిపివేయడం దారుణం అని ఎద్దేవా చేశారు.ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి కమిషన్లకు కేంద్రంగా రాష్ట్ర పరిపాలన నడుస్తోందని తీవ్రంగా విమర్శించారు... ఈ కార్యక్రమంలో జమ్మికుంట పీఏసీఎస్ చైర్మన్ పోనగంటి సంపత్,వీణవంక పీఏసీఎస్ చైర్మన్ విజయ్ భాస్కర్,జమ్మికుంట మార్కెట్ చైర్మన్ స్వప్న - సదానందం, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి వివిధ గ్రామాల నుండి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

గోదావరిఖని , ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)



రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాలు జారీ చేశారు.శుక్రవారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై మున్సిపల్ కార్పొరేషన్,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎస్ టి పి (సెవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) అధికారులు,కార్పొరేషన్ లోని డిస్ట్రిక్ట్ ఇంజనీర్,అసిస్టెంట్ ఇంజనీర్ లు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జాప్యం జరుగుతున్నాయని,సకాలంలో పనులు పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచడం,పారిశుద్ధ్య సేవలు మెరుగువడం, తాగునీటి సరఫరా,డ్రైనేజ్ వ్యవస్థల అభివృద్ధి వంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.ఇరిగేషన్ శాఖ పనులు రైతులకు వాడుకకు అందుబాటులో రావాలన్న ఉద్దేశంతో వాటిని వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఎలాంటి లోపాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలని,నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులు జరిగేలా చూడాలన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే తెలిపారు.

## ఆధునిక భారత చరిత్రలో మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు పూలే

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 11 :



ఆధునిక భారత చరిత్రలోనే మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు అన్నారు . ఈ మేరకు శుక్రవారం రామగుండం మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ ఎస్ టి పి సి కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు మొదట జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఆధునిక సమాజంలో పీడిత, వెనుకబడిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన చిరస్మరణీయుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. సమాజంలో మహిళల పట్ల వివక్ష, అంటరానితనం,సాంఘిక దురాచారాలకు కుల వివక్షకు వ్యతిరేకంగా పూలే పోరాడారని తెలిపారు. ముఖ్యంగా విద్య లేకపోవడంతో జ్ఞానం లేకుండా పోయిందని జ్ఞానం లేకపోవడంతో నైతికత లోపించిందని నైతికత లేకపోవడంతో ఐక్యమత్యం లేకుండా పోయిందని ఐక్యమత్యం లేకపోవడంతో శక్తి లేకుండా పోయిందని శక్తి లేకపోవడంతోనే శూద్రులు అనబడే ఇప్పటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అధోగతి పాలయ్యారని, జ్ఞాన సముపార్జనకు విద్య ఒక్కటే మార్గమని, ఎన్నో విద్యాలయాలు నెలకొల్పి శూద్రులకు, స్త్రీలకు విద్యని అభ్యసింప చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరు మహనీయుల అడుగుజాడల్లో వారి ఆలోచనలతో సమాజ శ్రేయస్సుకై పాటుపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ సభ్యులు చీమల ఆనంద్ జిమ్మిడి అశోక్ జిమ్మిడి శాంతి కుమార్ దుర్గం వెంకట నరసయ్య చందనగిరి శివప్రసాద్, నాస సునీత, మూడవ డివిజన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసేది డబ్ల్యూజేఐ

**- డబ్ల్యూ జే ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్**

**జమ్మికుంట నూతన కమిటీ నియామకం...**

**- డబ్ల్యూ జే ఐ అధ్యక్ష కార్యదర్శులు అంబాల ప్రభాకర్, అయిత రాధాకృష్ణ**





**జమ్మికుంట, ఏప్రిల్ 11( ప్రజాజ్యోతి):** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేది వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జే ఐ) మాత్రమే అని ఆ సంఘం రాష్ట్ర నాయకులు తాడూరి కరుణాకర్, శివనాధుని ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట లో ఏర్పాటు చేసిన సమావేశంలో జమ్మికుంట మండల నూతన కమిటీని వారు ఎంపిక చేశారు. డబ్ల్యూజేఐ జమ్మికుంట మండల అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు అంబాల ప్రభాకర్ , ప్రధాన కార్యదర్శిగా నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణను నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ముందు వరుసలో ఉంటుందని జర్నలిస్టుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో ఉన్న జర్నలిస్టుల పరిస్థితి దారుణంగా ఉందని ఒకవైపు యాజమాన్యాల ఒత్తిడి ఉంటే ఎలాంటి ఆదాయం లేకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతుందని వారు అన్నారు. గతంలో ఏ జర్నలిస్టు సంఘం కూడా పూర్తిస్థాయిలో జర్నలిస్టు న్యాయం చేయలేదని రాబోయే రోజుల్లో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత జర్నలిస్టులతో పాటు పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల కూడా ప్రభుత్వం అందించే అన్ని ప్రయోజనాలలో ప్రతిఫలం వచ్చే విధంగా డబ్ల్యూ జేయు ఉంటుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఘాన్ని నూతన కమిటీ ఆధ్వర్యంలో మరింత బలోపేతం చేసి ముందుకు సాగాలని అందరూ కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని వారు సూచించారు. అనంతరం నూతన కమిటీకి వారు శుభాకాంక్షలు తెలిపారు.

**జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తాం..**

**జమ్మికుంట మండల అధ్యక్ష కార్యదర్శులు..**

వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జమ్మికుంట మండల అధ్యక్ష కార్యదర్శిగా ఎన్నికైన అంబాల ప్రభాకర్, అయిత రాధాకృష్ణ మాట్లాడుతూ, మాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సంఘం సభ్యులందరినీ ఏకం చేసి సంఘం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మోరె ప్రశాంత్, జిల్లా అధ్యక్షులు ఎన్. కేదారి, మండల ఉపాధ్యక్షులు, మద్దె ర్ల,కుమారస్వామి, ఎన్.సతీష్, సహాయ కార్యదర్శులు నేదుర సమ్మయ్య, పసునూటి శ్రీకాంత్,కొంగల కుమార్ యాదవ్, కమిటీ సభ్యులు ఎన్.శంకర్, శ్రీనివాస్, దేవేందర్, రాజు, రవి, సుజాత, తదితరులు ఉన్నారు.

## తండ్రిని కడతేర్చిన కుమారుడు

**ఎల్లారెడ్డిపేట.(ప్రజాజ్యోతి) ఏప్రిల్, 11**



మద్యం మహమ్మారి బంధాలను బంధుత్వాలను కనుమరుగు చేస్తుంది... రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కన్నతండ్రిని కొడుకు కడతేర్చిన ఘటన కలకలం సృష్టించింది. మండల కేంద్రానికి చెందిన కుంచె కనకయ్య అనే వ్యక్తి తన కుమారుడైన పర్శరాములు చేతిలో మృత్యువాత పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పర్శరాములు అనే వ్యక్తి తాగుడుకు బానిసై కుటుంబ సభ్యులతో తరచూ గొడవ పడేవాడు. తల్లితండ్రులు ఎన్నిసార్లు మందలించిన వినకుండా విచ్చలవిడిగా తాగుతూ తిరుగుతూ చెడువ్యసనాలకు అలవాటు పడ్డాడు. మృతుడు కనకయ్య శుక్రవారం రోజున తాగి వచ్చిన కుమారుడిని మందలించడంతో తాగిన మైకంలో పర్శరాములు కర్రతో తండ్రి మెడపై బలంగా కొట్టడంతో కనకయ్య అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.

# మనువాదంపై పోరాటమే పూలేకిచ్చే ఘనమైన నివాళి

## సిపిఐ(ఎం) నాయకులు కల్లెపల్లి అశోక్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 11 :**
మనువాదంపై పోరాటమే పూలేకిచ్చే ఘనమైన నివాళి అని సిపిఐ(ఎం) నాయకులు కల్లెపల్లి అశోక్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి అమర్ నగర్లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కుల జాడ్యం మన దేశంలోనే ఉన్నదని, వేల సంవత్సరాలు గా కులం పేరుతో ఆధిపత్యం చేస్తూ సామాజిక, ఆర్థిక దోపిడీ కొనసాగిన దానికి వ్యతిరేకంగా తమ జీవితాంతం పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారులని పూలే దంపతులను కొనియాడారు. నేడు దేశంలో పాలిస్తున్న ఆర్ఎస్ఎస్, బీజేపీ పాలకులు పచ్చి మతోన్మాద అవకాశవాద రాజకీయాలను నడుపుతూ దేశంలో వైషమ్యాలను రెచ్చగొడుతూ మరల పాతకాలపు నీచమైన రాచరిక వ్యవస్థలోకి తీసుకెళ్ళే దుష్ట ప్రయత్నాలు చేయడం దుర్మార్గమన్నారు. పూలే స్ఫూర్తితో సామాజిక, కుల అణచివేతలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిపెల్లి రవీందర్,జిల్లాల ప్రశాంత్, మొదుంపల్లి శ్రావణ్ కుమ్మరి నవీన్ మధు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

## - నేడు నగర పరిధిలో దారి మళ్లింపు చర్యలు - కరీంనగర్ ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 11,ప్రజాజ్యోతి:**
హనుమాన్ జయంతి సందర్భంగా నేడు కరీంనగర్ నగరంలో నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్రకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నగర పరిధిలో మళ్లింపు చర్యలు చేపట్టనున్నామని కరీంనగర్ ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి శుక్రవారం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం సాయంత్రం నుండి శోభాయాత్ర జరగనున్నందున నగరంలోని గాంధీ రోడ్డు,వైశ్య భవన్,రాజీవ్ చౌక్, సర్కిల్ కమాన్ రోడ్,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా,బస్టాండ్, తెలంగాణ చౌక్,ఐబి చౌరస్తా,కోర్టు చౌరస్తా,మంచిర్యాల చౌరస్తా,గాంధీ విగ్రహం నుండి తిరిగి వైశ్య భవన్ వద్ద శోభయాత్ర ముగియనున్నదని తెలిపారు.యాత్ర జరిగే సమయంలో ఆయా మార్గాల్లో ఎటువంటి వాహనాలను అనుమతించబోమని తెలిపారు. ముఖ్యంగా ఈచర్యల్లో భాగంగా హైదరాబాద్, వరంగల్ వైపు నుండి నగరంలోకి వచ్చే బస్సులు సిరిసిల్ల బైపాస్ నుండి కట్టరాంపూర్ మీదుగా,అంబేద్కర్ స్టేడియం, కలెక్టరేట్ రోడ్,ప్రతిమ మల్టీప్లెక్స్ నుండి బస్టాండ్ కి బస్సులను,ఇదే మార్గంలో వచ్చే కార్లు, మోటారు సైకిళ్ళు ఇతర చిన్న వాహనాలను మైసూర్ బేకరీ నుండి గణేష్ నగర్ మీదుగా అంబేద్కర్ స్టేడియం, కలెక్టరేట్ రోడ్, ప్రతిమ మల్టీప్లెక్స్ నుండి నగరంలోకి అనుమతించనున్నామని ఏసిపి తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటు పడ్డ ఘనుడు

## మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 11
బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అహర్నిశలు కృషిచేసిన ఘనుడని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం సమీపంలో మహాత్మ జ్యోతిబాపూలే నూట 19వ జయంతి వేడుకలను శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు స్వీట్లు పంపిణీ చేశారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రానావేనా క్రాంతి మెట్టు శ్యామ్ అల్లం దేవేందర్ మొగిలి సదానందం పొట్యాల మొండయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి..



**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:**
వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ మెట్ పల్లి పట్టణంలోని బర్కత్ పుర యూత్ ఆధ్వర్యంలో మదీన మస్జిద్ లో జుమ్మా నమాజ్ తర్వాత నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన వ్యక్తం చేసిన ముస్లింలు. వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా మత స్వేచ్ఛ సమానత్వానికి హామీ ఇచ్చే రాజ్యాంగంలోని 14, 25, 26 ఆర్టికల్స్ లను నేరుగా ఉల్లంఘించడమే అవుతుందని, దీని ద్వారా ముస్లింల మతపరమైన స్వేచ్ఛలో జోక్యం చేసుకోవడం, ముస్లింల రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని, ఈ బిల్లు ద్వారా మసీదులు, ఈద్గాలు, శ్మశాన వాటికలు, అశూర్ ఖానా లు వంటి మతపరమైన ప్రదేశాలతో సహా వక్ఫ్ ఆస్తులకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని, ఇది వక్ఫ్ బోర్డుల అధికారాన్ని నిర్వీర్యం చేస్తుంది అని ఆరోపించారు.ఇట్టి కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముఫ్తీ అబూ బకర్, యం.డి. ఖదీర్, యం.డి. రయీస్, తమీజ్ బర్కత్ పుర యూత్ అధ్యక్షులు ఖాజా అజీమ్, ఉపాధ్యక్షులు సమీర్, సోహేల్, అష్ఫక్, సమీర్, ఆబిద్, ముజ్జు, అలీం, ఆసిఫ్, సుమేర్, ఫయాజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మద్యం దుకాణాలు బంద్

## పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 11,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈ రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వైన్స్ షాపులు,బార్లు,క్లబ్,మద్యం డిపోలు మూసివేస్తున్నట్లు కరీంనగర్ సీపీ గౌస్ ఆలం శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.హనుమాన్ జయంతి సందర్భంగా శాంతిభద్రతల దృష్ట్యా మూసివేస్తున్నట్లు ప్రకటించారు.ఈ ఆదేశాలను ఎవరైన ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆ రోజు మొత్తం బార్లు వైన్ షాపులు ఇతర మద్యం డిపోలపై పోలీసు నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.హనుమాన్ శోభా యాత్ర సందర్భంగా పోలీసుశాఖ తరుపున అవసరమైన అన్నీ భద్రతా చర్యలు తీసుకుంటున్నామని కమీషనర్ తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేత

**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 11,ప్రజాజ్యోతి:**



సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను శుక్రవారం మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి-అంజన్ కుమార్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి ఉన్నదని,అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు,సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ సంఘం బలోపేతానికి కృషి చేయాలి



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఎంపీ ఆర్ కృష్ణయ్య రామగుండం ఎన్ టి పి సి పరిధిలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణకు విచ్చేసి ఆవిష్కరణ అనంతరం తిరుగు హైద్రాబాద్ ప్రయాణంలో కరీంనగర్లో బీసీ సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్ నివాసానికి రావడం జరిగింది. బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్లు కలిసి శాలువాతో సత్కరించి పూలే బొకే అందించారు. ఆర్ కృష్ణయ్య అన్నగ జిల్లాలో బీసీ సంఘం బలోపేతానికి తీసుకోవలసినటువంటి చర్యల పైన చర్చించడం జరిగింది. వారితోపాటు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్ విద్యార్థి సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సంజీవ్ బీసీ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి నివాళులర్పించిన నర్సింగోజు శ్రీనివాస్



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి) మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా కరీంనగర్ నగరంలోని కోతి రాంపూర్ లో గల జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా వినమ్ర నివాళు లర్పించిన బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన అయ్యప్ప భక్తుడు రాజేశ్వరరావు



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 11

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల ఉపాధి హామీ కూలి పనులు చేస్తున్న కూలీలకు అయ్యప్ప జన్మదినం సందర్భంగా కూలీలకు అయ్యప్ప స్వామి భక్తుడు రాజేశ్వరరావు మధ్య ప్యాకెట్లను శుక్రవారం రోజున అందజేశారు అయ్యప్ప భక్తుడు అల్లం దేవేందర్ ఉపాధ్యాయి కూలీలు తదితరులు పాల్గొన్నారు

## పోషణ పక్షం ఆరోగ్యం పౌష్టికాహారం పై అవగాహన



మల్లాపూర్ ఏప్రిల్ 11,ప్రజాజ్యోతి:

మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో శుక్రవారం మొదటి అంగన్వాడి సెంటర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అంగన్వాడి సంఘం అధ్యక్షురాలు అల్లాడి శ్యామల మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే వారి కుటుంబం పిల్లలు ఆరోగ్యంగా ఎలా ఉంచాలో తెలిసే అవకాశం ఉంటుందని ముఖ్యంగా గ్రామ సంఘాల సభ్యులు వీవీలు మహిళలు గర్భవతులు మహిళలకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో జరిగే పోషణ అభ్యాన్ కార్యక్రమాల్లో మండలంలో కలిసి పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అందరి మహిళల ఆరోగ్యమే మా అధ్యయమని ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సౌజన్య,అంగన్వాడి ఉపాధ్యాయురాలుమదీనా బేగం,పుష్ప, రజిత పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

కొడిమ్యాల,ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి):ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఎలగుర్తి రవీందర్,మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్,నాయకులు కొత్తూరి స్వామి,నేరెళ్ల మహేష్,కోలపురి రమేష్,మహంకాళి గంగయ్య,పెంట లక్ష్మణ్,పెంట మల్లయ్య,దుబ్బాక అరుణ్,లింగాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

- కోరుట్ల జమే మస్జీద్ ముందు నల్ల బ్యాడ్జ్, ప్లే కార్డ్స్ పట్టుకొని శాంతియుత నిరసన
- వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును ఉపసంహరించకపోతే ఉద్యమాలు చేపడతాం
- మౌలానా మజర్ ఖస్మి, కోరుట్ల హడాక్ కమిటీ అధ్యక్షుడు అన్వర్ సిద్ధికీ డిమాండ్







కోరుట్ల ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుట్ల జమే మస్జీద్ ముందు మౌలానా మజర్ ఖస్మి, కోరుట్ల హడాక్ కమిటీ అధ్యక్షుడు అన్వర్ సిద్ధికీ డిమాండ్ చేశారుకోరుట్ల వక్ఫ్ బోర్డు జేఏసీ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నమాజ్ అనంతరం నల్ల రిబ్బన్ ధరించి, ప్లే కార్డ్స్ పట్టుకొని శాంతియుత నిరసన తెలిపారు. వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు వల్ల ముస్లిం సమాజానికి, మస్జీద్ లకు, మదరసాలకు, ఖబరస్తాన్ లకు, ముస్లిం సమాజం యొక్క మతపరమైన స్వేచ్ఛకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రవేశ పెట్టిందని ఈ బిల్లు వల్ల ముస్లిం సామాజిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఈ బిల్లును వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నయీముద్దీన్, అజరుద్దీన్,మసిఉద్దీన్,అమెర్, రషీద్,అహ్మద్, జాకీ,షాఐబ్, అదిల్,అద్నాన్ తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు వరం రాజీవ్ యువ వికాసం పథకం

**- కటుకం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి, జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్**



కోరుట్ల, ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి ప్రతినిధి

భవిష్యత్తును మలిచే గొప్ప పథకం రాజీవ్ యువ వికాసం, ఈ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ పథకం రూ.6,000 కోట్ల భారీ బడ్జెట్ లో రూపుదిద్దుకుంది అని అన్నారు. మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది అని, ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక్కో లబ్ధిదారుడికి అత్యధికంగా రూ.4 లక్షల ఆర్థిక సాయం అందుతుందని, 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన నిరుద్యోగ యువత వ్యాపారం, స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేయగలుగుతారని ధీమా వ్యక్తం చేశారు. సొంతంగా వ్యాపారం ప్రారంభించాలని కలలు కనేవారికి ఇది భరోసా కల్పించే అవకాశం అని అన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునే వారు కొత్తగా కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారని, 2016 తర్వాత పొందిన ధృవీకరణ పత్రాలను కూడా పరిగణలోకి తీసుకుంటామని వారు తెలిపారు. రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ వీటిలో ఏ ఒక్కటి వున్నా సరిపోతుందని అన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల్లో హెల్ప్ లైన్ సెంటర్లను సంప్రదించవచ్చని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఇంతటి చక్కని పథకాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జగిత్యాల నుండి యువికాకు ఎంపికైన అశ్విని కి అభినందనలు



జగిత్యాల,ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి)

ఇస్రో వారి ప్రతిష్టాత్మక కార్యక్రమం యువికా-2025 రాష్ట్ర విద్యార్థులు తమ సత్తా చాటినారు.గతంలో ఎన్నడూ లేని విధంగా 12 మంది 9వ తరగతి విద్యార్థిని,విద్యార్థులు ఎంపికై జాతీయ స్థాయిలో శభాష్ అనిపించుకున్నారు. యువికా ప్రారంభమైన 2019 నుండి ఇప్పటి వరకు రాష్ట్రం నుండి 3 నుండి 5గురు విద్యార్థులు ఎంపికవగా ఈ మారు ఎస్.సి.ఈ.ఆర్.టి ప్రోత్సాహం, జిల్లా సైన్స్ అధికారుల కృషి వల్ల ఎక్కువ మంది విద్యార్థులు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవడమే గాకుండా రాష్ట్రం నుండి ఎక్కువ మంది మే-2025 లో దేశంలోని 7 పరిశోధక కేంద్రాల్లో ఇస్రో 2 వారాలపాటు అంతరిక్ష అనువర్తనాలపైన నిర్వహించే ఆవాస శిక్షణా కార్యక్రమాలకు ఎంపిక కావడం పట్ల జగిత్యాల విద్యాశాఖ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.జిల్లా విద్యాధికారి కె రాము మన జిల్లా నుండి ఎంపికైన కోడిమ్యాల తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని కొలసాని అశ్విని ని సన్మానం చేసి భవిష్యత్తు లో శాస్త్రవేత్తగా ఎదగాలని ఆశీస్సులు అందజేశారు మరియు ప్రిన్సిపాల్ లావణ్య ని, విద్యార్థి తల్లిదండ్రులను , మోడల్ స్కూల్ సైన్స్ టీచర్లను అభినందించారు. ఈ సందర్భంగా 15 రోజులపాటు ఇస్రో శిక్షణ కు వెళ్తున్న అశ్వినికి శ్రద్ధ హాస్పిటల్ యాజమాన్యం మరియు ఫిజికల్ సైన్స్ ఫోరం సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్,ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్, ఎం ఇ వో దామోదర్ రెడ్డి, ఫిజికల్ సైన్స్ ఫోరం సభ్యులు శ్రీనివాసులు, రాజకిషన్, హరీష్,రామచంద్రం, ఎ వి న్ రాజు లు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు వరం...రాజీవ్ యువ వికాసం పథకం

### లింగాల అజయ్ కుమార్‌వైస్ ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్



**కొడిమ్యాల,ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి):** భవిష్యత్తును మలిచే గొప్ప పథకం రాజీవ్ వికాసం,ఈ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ లింగాల అజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ పథకం రూ.6,000 కోట్ల భారీ బడ్జెట్ తో రూపుదిద్దుకుందని అన్నారు.మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని,ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలన,లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఒక్కో లబ్ధిదారుడికి అత్యధికంగా రూ. 4 లక్షల ఆర్థిక సాయం అందుతుందని,5 లక్షల మంది ఎస్సీ,ఎస్టి,బిసి,మైనారిటీ యువతకు ప్రయోజనం చేకూరుతుం దని తెలిపారు.ఈ పథకం ద్వారా అర్హత కలిగిన నిరుద్యోగ యువత వ్యాపారం,స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేయగలుగుతారని ధీమా వ్యక్తం చేశారు.సొంతంగా వ్యాపారం ప్రారంభించాలని కలలు కనే వారికి ఇది భరోసా కల్పించే అవకాశం అని అన్నారు.ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునేవారు కొత్తగా కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేయవలసిన అవసరంలేదని అధికారులు స్పష్టం చేశారని,2016 తర్వాత పొందిన ధ్రువీకరణ పత్రాలను కూడా పరిగణలకి తీసుకుంటామని వారు తెలిపారు.రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ వీటిలో ఏ ఒక్కటి ఉన్న సరిపోతుందని అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో ఆఫీస్ లో 2 సెట్లు దరఖాస్తు ఫారాలను ఇవ్వాలని కోరారు.అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు.ఇంతటి చక్కని పథకాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంజన్న దర్శనానికై కాలినడకన వస్తున్న దీక్ష స్వాములకు పండ్ల పంపిణీ




**జగిత్యాల,ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి)** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా జగిత్యాల జిల్లాలో గల కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో చిన్న జయంతి ఉత్సవాలు శుక్రవారం రోజు నుండి ప్రారంభమ య్యాయి. 3 రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, చతిస్గఢ్ రాష్ట్రాల నుండి దాదాపు 3 లక్షలకు పైగా దీక్షాపరులు మరియు సాధారణ భక్తులు అంజన్న దర్శనానికై కాలినడకన, వాహనాలలో వస్తుంటారు.ఈ కార్యక్రమంలో భాగంగా 41 రోజులు దీక్ష తీసుకొని హనుమాన్ మాల విరమణ కొరకు కాలినడకగా వస్తున్న స్వాములకు గోవిందు పల్లె ఆర్యవైశ్య సంక్షేమ సంఘం దీక్షపరులకు త్రాగునీరు, అరటిపండ్లు, మజ్జిగ ను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం చిన్న జయంతి మరియు పెద్ద జయంతి సందర్భంగా సేవ చేస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా త్రాగునీరు, అరటిపండ్లు, మజ్జిగ ను అందిస్తుండటం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఊటూరి నవీన్, కార్యదర్శి బొడ్ల రాజు, వాసవి వెల్ఫేర్ అధ్యక్షుడు పల్లేర్ల రాజు, వర్తక సంఘం అధ్యక్షులు కమటాల శ్రీనివాస్, అధ్యక్షులు వాణి నగర్ అధ్యక్షులు బొల్లం పాపయ్య, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గోవింద పల్లె ఆర్యవైశ్య సంక్షేమ సంగం అధ్యక్షులు బాసెట్టి ప్రభాకర్, కోశాధికారి పల్లెర్ల సుధీర్, కార్యవర్గ సభ్యులు పెద్ది సతీష్ కమాటాల శ్రీనివాస్,పెద్ది శ్రీనివాస్, సూర శ్రీనివాస్, పిప్పరి శ్రీనివాస్ కటకం శ్రీనాథ్, యాంసాని ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

### - జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**కోరుట్ల ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి ప్రతినిధి** కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ సామాజిక సంస్కర్తల దార్శనికుడు సామాజిక న్యాయ పితామహుడు బలహీన వర్గాల చైతన్య స్ఫూర్తి దాత మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం మహిళా సాధికారత విద్యను పెంపొందించడం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు 19వ శతాబ్దంలో జ్యోతిభాపూలే ప్రారంభించిన అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం అనే మహోన్నత ఆశయాన్ని 20వ శతాబ్దంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సైతం స్ఫూర్తిగా తీసుకొని కొనసాగించారు చట్టపరంగా ఎలాంటి వివక్షత తారతమ్యాలు లేకుండా ప్రజలందరికీ సామాజిక న్యాయం హక్కులు దక్కాలని పూలే జీవితాంతం పరితపించారని సంఘసంస్కర్త సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కోరుట్ల పట్టణ జువ్వాడి భవన్ లో నిర్వహించడం జరిగిందన్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు అని మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిల్చాడన్నారు సమాజంలో కులపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోషణ మహాత్ముడు అని కొనియాడారు ఆయన ఆలోచనలను ఆశలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోగ్రాభి ఏ ఆర్ అక్బర్ దశరథం చిట్యాల లక్ష్మినారాయణ నేమూరి భూమయ్య ముల్క ప్రసాద్ సదుల వెంకటస్వామి అల్లం రాజమౌళి శేఖర్ యూట్యూబర్ రాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంజన్న దీక్షా స్వాములకు చిన్నారులచే పండ్లు పంపిణీ

**జగిత్యాల,ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి)**

జగిత్యాల జిల్లా కేంద్రం వివిధ గ్రామాల నుండి కాలి నడకన కొండగట్టుకు వెళ్లే హనుమాన్ దీక్షా స్వాములకు శుక్రవారం రోజున సాయంత్రం కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద కరబూజ,పండ్లు, త్రాగునీరు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో బండారి విజయ్, అశోక్, చిన్నారుల పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు సర్వం సిద్ధం

- నేడు చొప్పదండి నియోజకవర్గంలో లాంఛనంగా ప్రారంభం
- 342 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- 5.86 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా

**కరీంనగర్ :** ధాన్యం కొనుగోళ్లకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. యాసంగిలో 3.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నది. చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం చొప్పదండి నియోజకవర్గంలో లాంఛనంగా కొనుగోళ్లకు శ్రీకారం చుట్టనున్నారు. జిల్లాలో ప్రతి గ్రామంలోనూ, పెద్ద గ్రామాల్లో అవసరమైతే రెండేసి కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 180, ఐకేపీ ఆధ్వర్యంలో 120, డీసీఎంఎస్ ఆధ్వ ర్యంలో 38, హాకా ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ధాన్యం కోతలు పూర్తవుతుండడంతో రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 342 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 3.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ కొనుగోలు కేంద్రాలలో సన్న,దొడ్డు రకం వరి విత్తనాలను కొనుగోలు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో యాసంగిలో 2,66,896 ఎకరాల్లో వరిసాగు జరిగింది. ఇందులో 1,99,051 ఎకరాల్లో దొడ్డు రకాలు, 67,845 ఎకరాల్లో సన్న రకం సాగుచేశారు. వీటిలో సుమారు 40వేల ఎకరాల్లో విత్తనపంట ప్రధానంగా హుజురాబాద్ రెవెన్యూ డివిజన్‌లో సాగైంది. వాతావరణం అనుకూలంగా ఉండడంతో ఈసారి 5,86,723 మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వస్తుందని అంచనా వేశారు. దిగుబడిలో 4,57,817 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం, 1,28,906 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం వస్తుందని అంచనా వేశారు. రైతుల స్వంత అవసరాలు, సీడ్ దిగుబడి కింద 2,26,713 మెట్రిక్ టన్నులు మినహాయిస్తే 3,60,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని భావించి ఏర్పాట్లు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలకు 2,74,946 మెట్రిక్ టన్నుల దొడ్డు వరి ధాన్యం, 85,054 మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం వస్తుందని భావిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తూకం వేసేందుకు యంత్రాలు, గన్నీ బ్యాగులు, టార్పాలిన్లను అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. 7,472 టార్పాలిన్ల అవసరం కాగా 4,955 ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. మిగతా వాటిని తెప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం అందు బాటులో ఉన్న ప్యాడీ క్లీనర్లకు మరో 15 ప్యాడీ క్లీనర్లను కొనుగోలు చేసి తెప్పిస్తున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నీడ కోసం టెంట్లు, తాగునీటి వసతి ఏర్పాట్లు చేస్తున్నారు. సన్న ధాన్యం గుర్తించేందుకు ప్రతి నాలుగైదు కేంద్రా లకు ఒక వ్యవసాయాధికారిని ఇన్‌చార్జిగా నియమించారు. ఆ అధికారి గ్రెయిన్ కాలిఫర్‌తో వరి ధాన్యాన్ని కొలిచి సన్న రకంను నిర్ధారిస్తారు. వరి గింజ 6 మి.మీ.పొడవు, 2 మి.మీ. వెడల్పు ఉంటేనే సన్నరకంగా గుర్తిస్తారు. గతంలో జిల్లాలో 336 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఈసారి అదనంగా మరో 6 కేంద్రాలతో మొత్తం 342 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం వెంటవెంటనే కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెబుతున్నారు. అంతే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే రైసుమిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

